శాఖిపడ మొత్తిఫలము లేఱించి భూసురులకర్పిం
చిన సుకృతియగునె । నింపుతటాకంబుఃఖండించి చే
పల మత్స్యభుక్కుల దన్ప పూన్యుడగునె । గుడి
గొట్టి యిటికలుహరిదితులసిదివ్వెలుఁ బంచిన
ధర్మనిరతుడగునె । ప్రబలపాతకపూర్ణుడల్పంపుసు
కృత । మునను శుద్ధుండు గాకుండునను టనిక్క ।
మూడుగాకేమి యిచ్చకంబన్ప్రతవాది । రామ॥౧౨
మందుమూకిడి గండమాలమాన్పగలేడు చక్క జే
య గలండె నక్కనోరు । వ్రేలివంకరమీద వీగ
నొత్తగలేడు కుదురు సేయగలండె గూనివీపు । త్రో
య జాలడు కుక్కతోకవంకరయైన నేటివంకలుదీ
ర్చ నెట్టులోపు । తన వారియొచ్చెంబు తానుతీర్పగ
జాలడోరులయొచ్చెముదీర్ప నోపు టెట్లు । దైవకృతమై
నవంకరదలగదోయి । యవశముగాకుండుగదయెంత
వానికైన । బొరలిదాని నెఱుంగక బుద్ధిజడుడు ॥ రా. ౧౩
ఋణశేషమున్ను రిపుశేషమున్ను వహ్ని శేషం
బున్న వచ్చుగీడు, భుక్తైపభూజన రక్తినిద్రాసక్తియ
గ్గలంబైన గీడావహిల్లు, కుత్సితాత్మునితోడ గోపన
జనముతో గొండికవానితో గోష్ఠితగదు, అన్భక

పశుమందిరాంగరక్షలయందు నేమఱు పాటొంద
నెగ్గజెందు, సృష్టి నయమార్గమెఱుగక యిచ్చవ
చ్చి, నట్లు చరియించువారికిహానివచ్చు, నాడికలు
గల్గు నిదినిక్కమరసిచూడ, రామ. ౧౪. పెట్టిపో
సిననాడెచుట్టాలరాకడ కలిమివేళ నెవారకాం
తవలపు, సేవచేసిననాడె క్షితినాథుమన్నన వయ
సుగల్గిననాడె వనితరక్తి। విభవంబుగలనాడె వెను
వెంట దిరుగుట వడియున్న నాడె మావారలనుట
పోడిమిగలనాడె పొరుగింటి పోరచిమగుడింపగ
లనాడె తగవుసూటి। యాత్మశక్తిఁదొలంగిన యవస
రమున। తనకునెవ్వరుగానిదితథ్యమరయు। బలి
మిచెడ నవయువపులు పనికిరావు। రామ. ౧౫.
చెఱువులోనీరునిల్చిన జానయోగ్యమౌ నదివార్ధి
జేర బానార్హమగునె। యుదకమల్పంబైనసుచ్చు
లో బడు జేప చెఱువు నిండిన వేళ జిక్కునెట్లు। చ
రణాయుధాండంబుచట్టుబౌనోర్చిన నవయంగ
జేసిన నల్పభుక్తి। వహ్ని యల్పంబైనవలననే మన
గూడ దదియు మండింప మేడంతగాల్చు। నాక్ర
మింపగ దగినచో సరివధింప। దగుఫలానేక్షకోర్కె,

యౌధత్వమునకు । వస్తుతత్త్వంబు పరికింపవలయు
జూడ । రామ. ౧౬. చేరదపగయునుదూరవుమై
త్రియు గావించనేనియు గార్యహాని । స్వస్వ్రపు
తో వైర మన్యనృపాలుతో మైత్రి యొనరించనేనిగి
డో దవకున్నె । త్యాగంబునకునాత్మభోగంబునకు
గాని విత్తార్జనంబు గావింపవలె । బాసకుపోనైనబ్రి
తిభాషలాడిన బొలతితో భాషింపబోవదగదు। ఇట్టి
నయ మార్గమెఱుగక యిచ్చవచ్చి । నట్లు చరి
యించువారికి హానిచెందు। నాడికల్గుగలు నిదిని
కల్మరసిచూడ । రామ. ౧౭. సూర్యుండుదళశ
తాంశుప్రలబోదజెమిన గలుగ వేగుహాలు చీకటు
ఖడాగ। జంఝానిలముదాడి నలుపదీపమునకు
గలుగ దేవపియింప గలశ మొకటి। వనిసాళువం
బుగువ్వనుబాఱ దఱిమిన డరుకోటరము లేదె దాని
బోవ। గరుడుండు వెనుదాక గాకోదరముడాగ
గలుగ దేవల్మీక బిల మొకండు । బలముగలవాడు
దుర్బలుఁబాఱఁదఱుము, దైవ మొక ప్రాపుగల్పింపఁ
దలఁపకున్నె, పొరలు నేప్రొద్దహంకారమున న
రుండు, రా॥ ౧౮. దానత్వముగలమానిసి యనిష

లక్షానసురవర్తనుఁడన్న యర్థమబ్బు, ననిహతవిక్రో
ముడని నన్నుతించిన రణభీరు డన్న యర్థములభిం
చు। నలసమానాకృతి నానస్వరదూర్పి యన్న
యర్థమునది యనుసరించు। ధీరహితుండని తివిరి
వర్ణింపమేధాహీనుడన్న యర్థంబుగలుగు। మను
జలోకాధిపతిని గీర్తనము సేయు। శబ్దముల్ నుతి
దగదని చాటిచెప్ప। వేఱెవానినుతింపంగ వేడ్క
కలదె। రా॥ ౧౯. తెరువాట్లుగొట్టి సత్తరువు పెట్టుట
కంటెన్యాయార్జితాన్న మింత్రైన మేలు। దోటలున
ఱికిన దొడ్డసావిడికంటె ననఘమై తగువంచ యు
రుగుమేలు।బహుఘాతకుడు పెట్టుపాయసాన్న ము
కంటె సద్వర్తనుడు పెట్టు జావమేలు। అందఱజెఱి
చి వెయ్యాఱు లిచ్చుటకంటె గష్టార్జితంబొక్కగ
వ్వమేలు। గర్వపడుదురుతమ పాట్లుగానలేక। ప్ర
భువులమటంచుమూర్ఖ యోపాయపరులు। వారిబో
గడంగ మాకుత్సవంబు లేదు। రామలిం॥ ౨౦. మా
న్యంబులియ్యసమర్థు డెవ్వడు లేడు మాన్యముల్ చె
ఱుప సామంతులంద। ఱెండిన యూళ్ళగో డెఱి
ంప డెవ్వడు పండినయూళ్లైన్న పొర్షులంద।

జితడు వేదయబంచు నెఱిగింపడెవ్వడు కలవానిసి
రియెన్న గలరుదొరలు। తనయాలి చీకటితప్పె
న్న డెవ్వడు పరకాంతఱంకెన్న బెద్దలంద। ఱిట్టి
దుష్టులకధికారమిచ్చినట్టి। రాజనసవలెగాక దు
ర్నయుల ననగ। నేమిపనియున్న యదిసత్క్రీం
దులకును। రామలిం॥ ౨౧. మలితీరువనిప్రజమూ
పంగవచ్చును వర్షంబుగురియింప వశముగాదు।గ
లవానిచే దండుగలుగొనవచ్చును ధనహీనుబ్రో
వంగ దరముగాదు। పందులబోదిపింప బరువులెత్త
గవచ్చు బులులనుశిక్షింపబోవరాదు। బలముచాల
నివాని భంగింపవచ్చును జేవగల్గినవానిజెనకరాదు
బాపమార్జించుటకు గాక పాపభవంబు। ప్రజలకా
పద బాపనోపదుగదయ్య। నీకటాక్షంబొకించుక
లేకయున్న। రామ॥ ౨౨. శ్రీమంతులనునాజ్ఞసే
యడొకండును బరుల నేరములెన్న బరువులెత్తు।
తోటలునఱికినదోసమెన్న డొకండు నడవిగొట్ట
కుమని యాజ్ఞవెట్టు। పరుపంటముంచినబాడిచెప్ప
డొకండు తప్పగొట్టినవాని దోసమెంచు। నమ్మ
గొల్చినవాని న్యాయమెన్న డొకండు తప్పగొల్చ

నవాని తప్పు జెప్పు । నిట్టిపెద్దల కధికారమిచ్చినట్టి
రాజునసవలెగాక దుర్నయులననగ । నేమిపని
యున్న యది సత్కరింపుము లకును । రామ॥ ౨౩.ఆ
క్రమింపగవచ్చు నన్యరాష్ట్రంబులు ప్రజలనంద
ఱి బాధవఱుపవచ్చు । నన్యాయవిత్తంబులార్జింపగా
వచ్చు విభవంబు పెంపుగావింపవచ్చు । మిత్రాధికా
రంబుమీటివేయగవచ్చు మహితాపరాధంబు మఱ
పవచ్చు । నొకమాటపల్కి వేఱొకటిసేయగవచ్చు
సంపదున్నతికి గర్వింపవచ్చు । నాయువధికంబు
గా గూర్పనలవియగునె । దుర్నయులు మీఱెఱుం
గక తుళ్ళితుళ్ళి । యిహాపరములకు వెలియౌదు
రింతెకాక । రామ॥ ౨౪. మేలుచేసినయట్టి మిత్రు
ల జెడగొట్టి పెద్దకిరీటంబుబెట్టనేల । తనప్రాపుగో
రు భూధవుల కెగ్గొనరించిగంధసింధురములగట్టనే
ల । తనుగొల్చుబంట్లజీతములుతక్కువచేసి ఘోట
కంబులుపెక్కుగూర్పనేల । ప్రజలను బడరాసిపా
ట్లకగ్గముచేసి యగ్రహారములు సేయంగనేల
యధికనింద్యాములీమసుడైనయట్టి । నృపునికీశుభ వి
భవసమృద్ధులెల్ల । శవకృతాలంకృతులుగావె చూ.

సేయ॥ రామ. ౨౫ మౌనంబుదాల్చుట మనవిచ్ఛ గింపమి గదిమివేయుట లోభకారణంబు। దర్శనంబియ్యమి తప్పునైపకయునిక— పెడమోము వెట్టుట ప్రియములేమి। గర్వంబుదెలుపుట కార్యాంతరాసక్తి సమయంబుగాదంట జరుపు సేయ్యు। నరయుదమన్న రంధ్రాన్వేషణాసక్తి యటేసినయంబు ధార్త్యంబు తెరువు। నిట్టిపభుమర్మ్మయవుజేష్ట తెలుగలేక। వెంబడించెడి వాడెపో వెర్రివాడు। దానికోడబడ డింగిత జ్ఞానశాలి ॥ రామ. ౨౬

పదుగురు కోతివెంబడి సంచరించ వాహకు ల్లేరె శవంబునకును, గంగిరెద్దుకు లేవెఘనతహార్యరావముల్ కలిమిగల్గదె వారకామినులకు, పులిగోవు జంపినకట్లను బోషింపదె స్థూలకాయములేదె దున్నలకును। పుప్పిపుంటికి లేదె పుట్టంబుగట్టుట వేణుధరుండెద్దు వెంటరాడె। న్యాయపద్ధతి నడువని యవనిపతికి। నిన్ని చిన్నెలు గలుగనికేమియనిన। సంతసముస జూడవలయు నాయయ్య సుఖము। రామ॥ ౨౭. కుమతియె చుట్టంబు కొండెకాడె। పియుండు కరుణావిహీనుడే కార్యవత్తు।

డౌరులసంపద కోర్వకుండుటే వ్రతనిష్ఠ క్రత్వను
ష్ఠానంబు కపటచింత । దుర్బలహారణంబు దోశ్శక్తి
కిఫలంబు కృతమెఱుంగమియె సత్కీర్తిగరిమ । ప్ర
జలగోడాలకింపమియె ప్రాభవచిహ్నా మనృత
మాడుటయె వాక్యఫలసిద్ధి । పాపభీరుండు గానిభూ
పాలునకును । నెట్టిఘనుడాశ్రయించిన నేమిగలు
గు । ధార్త్రికస్థలి యాచ్నయు దగ్ధమగును ॥ రా
మ ॥ ౨౫. కొండెంబువానికి గొనచెవి ముత్తియంబ
దయభావమువాని కొరయష్టి । యనృతోక్తివానిజి
హ్వారంగనర్తకి ఘాతుకత్వము వానికూత్రకోల ।
ముష్కరత్వమువాని ముంగొంగుబంగారు కూహ
కత్వమువాని గోడబారు । కూటసాక్ష్యమువానికూ
ర్పన్నగద్దెచూపోపమియును వానికోరుగుబిళ్ళ ।
పాపభీరుడుగాని భూపాలకునకు । నెట్టినృపునాశ్ర
యించిన నేమిగలుగు । ధార్త్రికస్థలియాచ్నయు
దగ్ధమగును । రామ ॥ ౨౬. ఆపన్నరక్ష సేయడు
గాని సజ్జనపీడసంబొనరింప బిఘుగుదునుక । నయ
శాస్త్రగరిమ పూనండుగాని దుర్నయ వ్యాపార
ములకు సిద్ధాంతకర్త । కాసైనధనసొమ్ము కర్ణునే

యడుగాని పరులసొమ్ము హరింపబ్రహ్మవేత్త । కల
నైన సత్యంబు పలుకనోపడుగాని యనృతంబు
లాడ సహస్రముఖుడు । ననుచుదనదు చరిత్రంబు
లవనిజనులు । నింప సేయంగ బ్రతుకు దుర్నీతిప
రుని । వైభవంబౌరయని మెచ్చువాడెమూర్ఖు ।
రా॥ ౩౦. తనతల్లిచోటనే తప్పనటించిన దురితా
త్మునకుగురు ద్రోహమెంత । కొంకొకింతయులేక
గురున కెగ్గొనరించు కఠినాత్మునకు గృతఘ్నత్వ
మెంత । కృతమెఱుంగనిమహా కిల్బిషాయత్తచిత్తున
కు మిత్రద్రోహ మనగ నెంత । పరమమిత్రులబా
ధ పఱచుదుర్నయునకు బ్రజలనందఱ గష్టపఱు
చుటెంత । యనుచు దనదు చరిత్రంబు లవనిజను
లు । నింద సేయంగ బ్రతుకుదుర్నీతిపరుని । వైభవం
బౌరయని మెచ్చువాడె మూర్ఖు । రామ॥ ౩౧
కడువింత యగుస్థూలకాయంబు గల్గుటచిత్రభూ
షాంబరసిద్ధిగనుట । తూర్యనాదంబులతో జనుదెం
చుటవాలవీజన సమావాప్తిగనుట । శృంగవేత్రోద్ధ
తిజేరరాకుండుట చూపరు నలుప్రరు జుట్టుకొనుట
స్వనియంతృవాక్యంబు వినితలయూచుట పశౌన

షు ద్రవహించు మత మెఱుగుట । గంగిరెద్దుకుమూర్ఖభూకాంతునకును । భేదమించుక యునుగాని పించదట్టి । ప్రభుపు వేడిన సత్క్రియాపటిమ చెడదె ।

రామ. ౩౨. తలకొనిపాముశాతలదన్న గాఁజూచుమిహిరబింబమునైన మ్రింగఁజూచు । దిగ్గంతితోనైన దీకొనగా జూచు బెబ్బులితోనైన బెనఁగఁజూచు । జలరాసులైనను జంగజాచగ జూచు నాకసంబును గేలనంటఁజూచు । కాలాహినోటను గాలుపెట్టగ జూచు యమునితోనైన బోరాడఁజూచు । నెదిరి తన్ను నెఱుంగక యెంతయైన । బరువులెత్తుదురాశ దుష్పార్థివుండు । దానికిఫలంబుమూలతో హానిసుమ్ము ।

రామ. ౩౩. సారమేయంబుట్టిచేరు డెంపునుగాని పడకుండబట్టునేపాలకుండ । కోతి కొబ్బరికాయగొనకెక్క పడద్రోయుగాని లోనిజలంబు లానగల । ముసలి పెండ్లాడి ముదితయౌవనము వ్యర్థము సేయుగాకేమి దానగాంచు । కాకిపుంగరనోట గఱచి డొంకలపాలు గావించుగాకేమిగాంచుదాన । చెడుగు నరుడోరుసంపద జెఱుచుగాని । తనకు నేమి ఫలింపదు తథ్యమరయ । నిందమూత్రింబు

వానికి నిలుచుజగతి । రామ. ౩౪. చిక్కినపసిమేను
చింపజూచునుగాకి బలిసినపసరంబుపైకిబోదు । న
క్కపీనుంగుల డొక్కలీడ్చునుగాని బ్రతికినజం
తువుపైకిబోదు । వెలనైనతరుశాఖదొలుచును నుసి
పుర్వు చేవమానికి వడిజేరబోదు । పుంటిమీదను నీ
గ గంటుపెట్టునుగాని గట్టినెమ్మేనును గదియబో
దు । బీదలనె దుష్ప్రభువుబాధపెట్టుగాని । చేవగల
వానిచెంతకు జేరలేడు । సింహముమదేభకుంభముల్
చింపజూచు । రామ॥ ౩౫. పరకాంతబట్టను పాయం
బుగల్గదె పరులనిందకుభయపడుటగాక । బలము
న్నదుర్బలు బరిభవింపగరాదెపాపంబునకునుక్కి
బడుటగాక । కల్మిగల్గిననాడు గర్వింపగారాదె లే
మిచే గుందంగ లేమిగాక । యధికారమున్న నా
డాగ్రహింప గరాదెయదితిన్న బడదక్క దనుట
గాకదుర్నయులుమీ దెఱుంగక దుండగమున । గా
ర్యములెమించ జేసి తత్కార్యఫలము । లనుభవింపు
దురాయాయియవసరముల । రామలిం॥ ౩౬. ఒకటి
గల్గ బదింటికూహాగావించును గల్గనూటికి ఘాటుప
డును । నూటగల్గినబదినూర్ల కపేక్షించు వేయిగ

ల్గినబదివేలుగోరు। నయుతంబుగల్గిన నాసించు ల
క్షకు లక్షగల్గిన బదిలక్షలకును। బాటుపెట్టుచునుం
డుబదిలక్ష లబ్బిన గోటికావలెనని కోర్కెసేయు
చాలునని యెంతగల్గిన స్వాంతమునను। సంతసిల్ల
డు గదధ నాశానిమగ్ను। డాసవిడువక యున్న
సౌఖ్యంబుగలదె। రామ. ౩౭.

ప్రాభవంబున్న బాపభయంబులేకున్న బ్రజ
లనేగతిబాధ పఱుపరాదు। తనలాభమున్న నింద
కుభయంపడకున్న గావింపడే యెంతకార్యమైన।
దయలేకయున్న సంతాన బాహ్యుండైన నొన
రింపరాని కీడొకటికలదె। ముష్కరత్వంబున్న
మూర్ఖసంగతియున్న బాల్పడడే యెంత పనికినైన
గాగలవిపత్తికి భయంబు గదురకున్న। జెల్లునెంతై
న ననియెడియుల్లమున్న। గానిపనికెంతకైన న
ర్గంబుగాడె॥ రామ. ౩౮ జలధివేష్టితమహీ చక్రి
మేలెమరాజు వెంటజేనెడుభూమి గొంచుబోడు।
కొండంతధనరాశి గూర్చుసంపన్నుండు వెంటగా
సొకసైన గొంచుబోడు। బహుధాన్యరాసులుపా
ర్జించు నాతండు వెంటసోలెడుకొల్చు కొంచుబో

డు। బహుమూల్య వస్త్ర సంపాదకుండగువాడు
వెంటవేఁలెడుగుడ్డ గొంచుబోఁడు। సిన్నియు నె
ఱింగి దుర్నయుండెందుకొఱకు। త్యాగభోగంబు
లుడిగి లుబ్ధతవహించు। వానిజన్మంబు జన్మమే వసు
ధలోన॥ రామ. ౩౯ జంగాలపాలు దేవాంగులవి
త్తంబు కాపువిత్తము పంబకానిపాలు। బలిజెలవిత్తం
బు పట్టెదాసరిపాలు గొల్లవిత్తముపిచ్చు గుంటిపా
లు। వ్యాపారివిత్తంబు వారకాంతలపాలు కలుజువి
త్తము రుంజ కానిపాలు। పరదాలకగుస్తి కరణాల
విత్తంబు కరిణీలధనము తస్కరులపాలు। కవులకీ
గలజాతి యొక్కటియులేదు। వితరణము వైశ్య
లకు బెండ్లి వేళగలదు। కొంగు పఱుతురు కుపతు
లాకూటికిపుడు॥ రామ. ౪౦ తమరు దానము సేయ
దలపోయరేకదా పరుల దానంబు సైపంగలేరు।
తమరు సత్యముపల్క దలపోయరే కదా పరుల
సత్యంబు సైపంగలేరు। తమరు సజ్జన గోష్ఠి దల
పోయరేకదా పరులసద్గోష్ఠి సైపంగలేరు। తమరు
సద్వర్తనిష్ఠదలపోయరేకదా పరులసద్వర్తము
సైపంగలేరు। దుర్నయగుణంబులివిపాయదోఁయియ

లేరు। వానికిఫలంబు యమసన్ని ధానమందు। దేట
పడుగాక యొరులకు దెలుపవశమె। రామ, ౪౧

నోరువాడైన బూతేరచింపగ జూచుధనము
పెంపైన మత్తత వహించు। కులమున్న సుగుణము
ల్గలుగక వర్తించు వయసున్న బరవధూ వాంఛ
బెనగు। బలమున్న దుర్బలుబరిభ వింపగ జూచుదృ
ఢవిద్యయున్న నాదింపదిపురి । త్యాగమించుక
యున్న దనుదా బొగడజూచు మణియమబ్బిన
నోరు మూపజూచు। దుర్న యుడువానిగుణములు
ద్రోయవశమె। దానికిఫలంబుయమసన్ని ధానము
నన। తేటపడుగాక యొరులకుదెలుపదరమె। రా
మ॥ ౪౨. అబ్బినవాని యిల్లాలిగట్టగజూచు దాని
య్యవలసిన దడ్డుజూపు। నలుసైనవాని యిల్లాక్రి
మింపగ జూచు దనకుగీడైన బాదములుపట్టు। న
ఋవుగా జూచుగొండంతైె నదనతప్పు గోరంత
యొరుతప్పు కొండసేయు। బంధులకిడ డంచు బ
రుల దూషించునుదనయిల్లుచొచ్చిన దడకవెట్టు।
దుర్న యులదుర్గుణంబులదోప్రియరాదు। దానికిఫ
లంబుయమసన్ని ధానమునన। తేటపడుగాక యొ

రులకు దెలుపవశమె । రామ॥ ౪౩. ఖరశాబమునకు
జక్రనియవసముభంగి సారమేయమున కాజ్యం
బుభంగి । జారచోరాళికి జంద్రోదయము భంగి గొ
శికంబునకుభాస్కరునిభంగి । రోగికిమలయమారు
తకిశోరముభంగి గాలిమేపరికి సుగంధిభంగి । వెలి
చవుల్మ జెగిన వెలదికిబతిభంగిగ ర్పితదంతునికిశష్కు
లికభంగి । షండునకులేతప్రాయంపు సకియభంగి ।
వాయసమునకు గోకిలస్వనముభంగి । దుష్టునకు స
జ్జనుండు హితుండుగాడు । రామ॥ ౪౪. మలయ
భూధరపవమాన మల్పంబయ్యు జంఝానిలము
కంటెసౌఖ్యకరము । చెలమబోవలి జలంబులుకొ
ద్దియయ్యును జలధితోయముకంటె శర్మదంబు ।
నలతియయ్యువిపంచికల మంజులధ్వనిభేరిరవము
కంటె బ్రియకరంబు । కొంచెమయ్యునువర్ణకుసు
మంబు పృథుకర్ణికారంబుకన్న సౌఖ్యప్రదంబు।గు
ణముగలవాని సంపదకొంచెమయ్యు । నర్థిజనుల
కు బ్రియకరం బగుచునుండు । నెంతసిరియున్న
బనియేమి యెడ్డెలకును । రామ॥ ౪౫. కందిరీగల
పట్టుకడగి రేపగ వచ్చుమానిపింపగరాదు దానిపో

టు। చెట్టుతో బెబ్బులి జెనకి రావచ్చును దప్పించు
కొనరాదు దానికాటు । వఱచునశ్వముతోకబట్టి
యీడ్వగవచ్చు దప్పించుకోరాదు దానితన్ను ।
కాకచే బొరుగిల్లు గాల్చిరావచ్చును తనయిల్లుగా
పాడ దరముగాదు । దుర్నయులు మీదెఱుంగక
దుండగమున । గార్యతతులెల్ల జేసి తత్కార్యఫల
ము। లనుభవింపుదు రాయాయియవసరముల। రా॥
కన్నంబుద్రిప్పి తస్కరుడింటివానికి వాడలేవని
ముంత్రవైచిచనునె। తెరవాటుకాడు చింతించునెక
ట్టీన బట్టుపట్చిన మానభంగమనుచు। వలబడ్డమైక
ముచూల్పహియించె సంచును విడువంగజూచునే
వేటకాడు। జారుండుపరకాంత శయ్యపై దారిచి
వావిగాదని పల్కవదలిచనునె। యాత్మజనుగుత్త
రూకల కమ్మునాత। దరణము నొసంగ జూచునే
యల్లునకతను। నెఱుగరింతియొకాకపరేంగితంబు।
రా॥ ౪౭. గోముఖవ్యాఘ్రంబు కూరలోనిదునాషి
కప్పకూతలుగూయు కాలభుజగ। మెఱచిపోవలి
గాల మేటిపోవలియూబి పైపూరి గ్రిమ్మిన పాడు
నుయ్యి। పైపంట్లు గలిగి బోపల బుచ్చుతరు శాఖ

గొంగళీ మూలదాకొలుపురాయి । చోరనేమఱచిం
చి పుంచుకొను ప్రవాహంబుకునుకు పట్టిన జుట్టు
కొనుదవాగ్ని । దుర్జనుడు వానిసమ్మిన దొడర కు
న్నె । హాని యెంతటివానికి నైన జగతి । తలదడిని
బాస జేసిన తగదునమ్మ । రామ॥ ౪౫. మితభాషి
యగునాని మేదకుండని పల్కు జడుడంచు వది
యుంచు శాంతపరుని । సంగవిరక్తు బుంస్త్వము లేని
వాడనుహాత లాంఛనునిని రోగార్తుడనుచు। కరు
ణాసముగుర్రి వికర్రిమహీనుడనిపల్కు దానశీలుని
వేష ధారియనును । అవలేపరహితు విద్యాహీను
డనిపల్కు దెలియనివాడను దీర్ఘదర్శి। పనికిమాలిన
వాడను బావభీరు। బుడమినెవ్వరు పొగడిక బొం
ద గలరు। దుర్జనునిచేత నెంత సాధుత్వమున్న । రా
మ॥ ౪౫. కోతికి జలతారు కుళ్ళాయి యేటికి విరజా
జిపూదండవిధవకేల । ముక్కిడికొత్తుకుముత్తెంపున
త్రేల నద్ద మేమిటికి జాత్యంధునకును । మాచకమ్మ
కునేల మౌక్తికహారముల్ క్రూరచిత్తునకు సద్గోష్ఠి
యేల। ఒంకుబోతునకు సద్వ్రితనిష్ఠ యేటికి వావి
యేమిటికి। దుర్వర్తునకు మా టనిలకడ సుంకరి

మోటు కేల। చెవిటివానికి సత్కథాశ్రవణ మేల। స
రసకవితారసంబు ముష్కరుని కేలరా॥ ౫౦. కోతికి
జలతారు కుళ్ళాయిబెట్టిన గోళ్ళవ్రక్కలు చేసికు
ప్ప బెట్టు। కుక్కనందలముతో గూర్చుండ బెట్టిన
సెంగిలాకులునాక నిలకనుఋుకు। దొడ్డపుట్టంబు తో
త్తుకు గట్టనిచ్చిన నదివేడ మఱకల కగ్గపఱుచు।
చెడిపెనువృదువైన సెజ్జపైజేర్చినడించివెంటల బ
వ్వరించబోవు। హీనజాతికినధికారమిచ్చనేని। హీ
నవర్తనమున జరియించుగాని। పూనుకొనిపెద్దపో
కల బోవగలడె। రామ. ౫౧. కోయిలరొదనేయ
గూయవేకాకంబుదంతిపట్టినబాట దుంతరావె ।
పొగడ పూయదె డొంగ బూయదే మోదుగ పాల
వండిన వేము పండకున్నె । శివుడు నర్తింప నాడవె
పిశాచంబులు నడువదేరాయంచ నడువబకము। వా
ర దాల్చురత్నంబువోడుగ దేభృత్యుండుకొండిక
వ్రాయ దేగురుడువ్రాయ। దొడ్డవాడు కవిత్వం
బుదొడరిచెప్ప। నల్పుడుకవిత్వముర చింప నభిల
షించు। వానివారింపబనిలేదు వసుకవులకు। రామ.
౫౨. బడ్డపైకెబాగముచున్నట్టినదివెంపు దూలిపోవు

సుస్వల్పకాలమునకు । కట్టపైబొరలంగ దట్టుతేటా
కంబునిమిషమాత్రింబైన నిలువలేదు । పెంపుగా బె
రిగిపిప్పిరిసిన విపినంబు దవవహ్ని దరికొల్ప దగ్ధ
మగును । అధికార మత్తత యత్యుగ్రియంబైనన
ది శీఘ్రమునన పెంపడగిపోవు । పాపకర్మంబుగావిం
చు బాధకడలి । యవధిలేదనికృశింతురవనిజను
లు । తెలియబడదె సుయోధ నామలచరితము । రా
మ॥ ౫౩. కదలునే యీగ రెక్కలగాడ్పున సురా
ద్రి యింకిపోవునె యనావృష్టిజలధి । తొలగునేత
మము ఖద్యోతజృంభణమున నాఱునే చుళుకోదకా
గ్నిదవము । పాగ చేబంధింపబడునె మత్తేభంబు క
ట్టచే నిలుచునే గాంగఝరము । గొడ్డంట్లబయలౌ
నె ఘోరకాంతారంబు చెదలుగ్రమ్మిన జేవశిఖలమా
నె । యెదిరిసత్త్వంబుతనసత్త్వమెఱుగలేక । పలుకు
దురు పెద్దపలుకులు పలువలెల్ల । దొలగద్రోయంగ
వశమౌనెపొడ్డువాని । రామ॥ ౫౪. చోరజారులకు
సుత్సుకతగల్గదటంచు నుదయింపకుండునే యుష్ణ
కరుడు । వెన్కబెట్టునె రాజవీథి జరించుచో గుక్క
కహాతకు భద్రకుంజరంబు । తీతువుల్ చెలరేగిదిక్కు

లరోద సేయ సంచరింపక యున్న సాహసంబు।
నక్కలన్నియుగూడి యొక్క పెట్టు మొఱుంగ
దాడిసేయకయున్న దాడిమేకము । కుమతులై
నట్టివారికిగొండఁజికిని। హితవుగాకుండునసత్క
వీశ్వరుండు। వేడకుండునెయరసిపృథ్వీతలేంద్రు
రామలింగేశ॥ ౨౭. నెక్కొను విష్ణుసన్నిధి కేగ
గ్గలిన నమృతాంబునిధి నోలలాడు సుఖము । నెరి
మెచ్చు నింద్రుసన్నిధికేగగల్గిన భవ్యరంభానాట్య
పాటవంబు। కలుగునదాకామగ మనంబుగలిగిన
ద్వీపాంతరసువస్తు వీక్షణంబు । సముకూఱుబాదుశా
సముఖంబు గల్గిన బృథుతర మానసాభీష్టసిద్ధి। సా
ధనంబూహ సేయక సాధ్యవస్తు। లాభమొనయగ
నాత్మ దలంతు రేల। చాలునది యింగితజ్ఞాన సర
ణిగాదు। రామ॥ ౨౮. పసరంబురాగైన బసులగా
పరితప్పు ప్రజలుదుర్నయులైన ప్రభువుతప్పు। భా
ర్యగయ్యాళైన బ్రాణనాథునితప్పు తనయుడుఘూ
ర్తైన దండ్రితప్పు। అశ్వంబురాగైననారోహకుని
తప్పుదంతిదుష్టైన మావంతుతప్పు। సైన్యంబుచెద

రిన సైన్యనాథుని తప్పుకూతురుచెడు గైనమాత త
ప్పు। ఇట్టితప్పులెఱుంగక యిచ్చవచ్చి । నట్లుచరి
యించువారికిహానివచ్చు। దానికోడ బడ డింగితజ్ఞా
నశాలి । రామ॥ ౫౭. జనులనిందించిన సామ్రాజ్య
మేటికి నక్కఱకొదవని యర్థమేల। జయముసిద్ధిం
చని సాహసంబేటికి సిరిలభించని రాజుసేవయేల
నక్షరం బెరుగనియధికారమేటికి గోర్కెదీరని స
తికూటమేల। వినయంబుగలుగని వితరణంబేటికి
క్షమపొఱంగిన తపశ్చర్యయేల। కాంతమందిరము
నలేనికలిమియేల। పరులనొప్పించునాశ్రిత భరణ
మేల। నాపదలకడ్డపడని సహాయమేల। రా॥ ౫౮.
అతిసమర్థునకు జేయగరాని పనిలేదు విద్యాధికు
నకెందువింతలేదు। పరుషవక్తకునోటబలుకరానిది
లేదుసత్యసంధునకు బక్షంబులేదు। హంతకారికి
యిత డాత డన్నదిలేదు దురితాత్మునకువావివరుస
లేదు।భాగ్యశాలికిలభింపని శోభనములేదు చెడ్డవా
కిరానిచేటులేదు। నెచ్చితిరిగినవానికినింపలేదు। క
ష్టమోర్వకయున్న సౌఖ్యంబులేదు। జ్ఞానసిద్ధిగా
కయున్న మోక్షంబులేదు। రా॥ ౫౯. జనసమ్మత

ముగాని పనిసేయగూడదు చలముగూడదు కార్య
సాధకునకు । గట్టు పోనిచ్చినగట్టుబేదరికంబుదు
ర్వ్యయపరుడైన దొలగుమిసిమి । ఘనతృష్ణ బెన
గినమనుష్యున్న దినశించునోరు చేటుగోరజేటొం
దు దనకు । డుమకుసేయగరాదు దూరంబుచూ
డక పట్టినపని కడముట్టవలయు । తెలివిచాలనిపని
సేయ గలుగుగీడు । అడుగవచ్చినబగ తెల్పుటను
చితంబు । దుర్జనులకెడపెట్టుట దొడ్డబుద్ధి । రాము
॥ ౬౦. దైవంబుకృపలేకతనుబ్రోవ దెవ్వడు మోహ
మగ్గలమైన మొనయుభయము। ఒంటిమి ఘనమై
న నూరనిల్వగరాదు చింత ఘనంబైన జిక్కు ద
నుపు । గర్వంబులావైన గల్గు పరాజయమాశ హె
చ్చినసుసౌఖ్యమునశించు । బలముతక్కువయైనబై
బట్టుబరువగు సంచారముడిగిన నటులుపక్షి । స్థలము
విడిచిన మిత్రుడేశత్రుడగును । తిండి మీరదొఱం
గిన దెబ్బలుముంచు । ముదిసి పెండ్లాడ జూచినము
ప్పుగలుగు । రా. ౬౧ కానున్న పనికి జంకలువై
చుకోరాదు గడచినవెతదుఃఖపడగరాదు । అగప
డ్డఫలమాన కాసించ గారాదునరనాథమున్న నన

ష్యరాదు। కలిసి తెలియరాదు తెలిసి కలియరా
దు గుజిగానిమాట కూకొనగ రాదు। తప్పివచ్చిన
చోట దాల్మిసేయగరాదు ముద్దుచెల్లనిచోటమురి
యరాదు। ఇందుముఖులకు నధికారమియ్యరా
దు। ఆనుషంగికఫలమల్పమనగరాదు। సాధువర్త
న లివిగదా చర్చసేయ। రాము॥ ౬౨. ఇల్లుచూచి
నదోచునిల్లాలిశుచిచువృత్తికులవిద్యలగపడుబలుక
పడిన।కొలనిలో దాగదీయజలము లోతేర్పడు జే
నిపంటలు కొయ్యగానెతెల్పు। ప్రిజలపొంకముదె
ల్పు బ్రిభుధర్మపాలనసుముఖతత్యాగంబు సొంపుదె
ల్పు। భాండశుద్ధతదెల్పు బచననైపుణ్యంబు కూతు
రుప్రకటించుమాతగుణము। కవితనేరుపు యతి
గూర్చు కరణిదెల్పు। నిట్టిబహువిధ ధర్మంబు లెఱు
గు నతడె। యింగితజ్ఞానశాలిమహీస్థలమున। రా
మలిం॥ ౬౩. ముంజేతికంకణంబునకద్దమేటికిదంగేటి
జుంటికిదాపయేల। వెలికాటుగ్రిష్మ కూరలరుచు
ల్గొననేలపరులెన్న నేలస్వభార్యగుణము। దొడ్డది
యననేలదొరదాల్చురత్నంబు గోచిపెట్టిన లేమి
దోచనేల। జన్వాదియలదిన జంకలెత్తగనేలనిధవ

కుపలసుళ్లు వెదుకనేల । వైత్రీతసమున్న జేష్టలవి
కృతులెల్ల । దేటపడ వేఱె వాక్రుచ్చి తెలుపనేల । గృ
హిణిలేకున్న గృహసౌఖ్య మహిమలేల । రా॥ ౬౪.
ఏనుగునిచ్చిన దానకళానిధి కళ్యంబునిచ్చు చేయ
వఘళంబు । కలితసాలంకృత కన్యాప్రదాతకు వర
దక్షిణయొసంగు వార్తయెంత । యర్థికిమాట పదా
ర్థిచ్చుదాతకు బత్తెంబొసంగు చేపాటిమేటి । గ్రా
మంబులియ్యంగ గలదానశీలున కిల్లుగట్టించుట
యెంతపింత । నిఖిలభువనావనైక నిర్నిద్రమతికి । నీ
కు ననుబ్రోచు టెంతటిని పుణ్యవృత్తి । గానసన్మాద
రించు సౌఖ్యముగ నెప్పుడు । రామ॥ ౬౫. పిడికెడుబి
చ్చంబు బెట్టనియత డెట్లు కామితార్థ మొసంగగాం
క్షు సేయు । సందె ముక్క్రొవచింప జాలనియత డె
ట్లుకృత్యనుష్ఠాన సంగతికినోపు । తండ్రికిమృతతి
థి తప్పించు నత డెట్లుపణ్య వతీర్థ సరణివడయు
దప్పికినీళ్లీకదఱుము వాడెటువలె నిష్టమృష్టాన్న సం
తుష్టి జేయు । సింగితజ్ఞాన మించుకయెఱుగలేక ।
యాచకజనంబులెల్ల దురాశచేత । హీనపుసుజాల
యాచింతురింతెకాక । రామ॥ ౬౬.

కటువేమిసేయు భుక్తమురుచింపని వానిహి తవాడ నప్రియుండేమిసేయు। ఘనధైర్య నిధికి శోకంబేమి సేయును గష్టమేమి యొనర్చు గర్తని రతు। తృష్ణబాధించు నేస్పృహదొలంగిన వాని సామయంబు మితాశి నేమిసేయు। మెలకువగల వాని నులుకేమి గాపించు నెగ్గుమాన విహీను నేమిసేయు। మృతికి రోయని నరుమృత్యువేమి సేయు।నీమమెడలనివాని గీడేమిసేయు। సింగితజ్ఞాని నొరు ధౌర్త్య మేమిసేయు। రా.౬౭.భయపలాయితునకు బ్రతికొకరి భయమేల తాఁచుదెంపను ముహూర్తంబువలెనె। దొంగసాని చెఱనోవ బొత్తింటనిలుచు నేచలువలెక్కనను భైషజ్యమేల మద్యపానము సేయు మడిపత్త్రమేటికి మొదలు నోపగ పడిముట్టు కొట్లు పదవిహీనునకును బైచెప్పులేటికి నయన హీనున కంబసంబువలెనె। బండి గోననేమిటికి లేకిపలుక లెత్త। బాటిరా మెచ్చునేటికి పౌరుషంబు। ఎత్తవలెనె యాపోశనం బెంగలికిని। రామ. ౬౮. మనుజుని దాత్రిపాని మత్కుణం బెఱుగునేవాయసం బెట్టునా ప్పి। మధుపానమత్తు డుగ్గలిచేవ యెఱుగునేకంతి

వేదసమశకం బెఱుగునె। నేనేమి యెఱుగును బెడ
తలకండమాత్ర స్పృహయుద్వ్యథ। చీమయెఱుగు నెట్లు
తనభార్య విరహవేదన జారుడెఱుగునే మృగయు
డెఱుంగునే మృగముబాధ। యెఱుగునే యల్లుడ
త్తవారింటిలేమి। ప్రజల కష్టంబు దుర్న్యయప్రభు
డెఱుగునె। యెఱుగడింతయు కాకపరేంగితంబు
రామలిం. ౧౯. ప్రజయాత్రి యెఱుగని ప్రభుప్రదూర
ము వెళ్ళి వచ్చనేమి చోట జచ్చనేమి। అపకీర్తిభాజ
నంబైపట్టీ పుత్రుండు పుట్టనేమి యతండు గిట్టినే
మి। దర్శనంబియ్యని ధరణీశ్వరుండింట నుండెనే
మి చితాగ్ని మండెనేమి। బహుజన ద్వేషియగు ప్ర
భువస్వరాష్ట్రంబు నేలనేమి చోట రాలనేమి। ప
తికిహిత మాచరింపని పద్మగంధి। చింతనుపసించెనే
మి నశించనేమి। యిట్టివారల సౌభాగ్య మెందుకో
యకు। రామ. ౨౦. కీడేమిచేసె జక్కనబకకు కాకికి
ఫణినేమి భేకంబు బాధపఱిచె। పులి కేమి యపరా
ధము ఘటించె ధేనువు చిమ్మట కేగ్గేమి చేసె జీర।
నేరమేమి యొనర్చె గిరంబు పిల్లికిడుంతకక్ష్యం జే
మిహానగు చేసె। నాచెమేమియొనరె నోగుగా

లిక్తి దీపమెరగలికడవి యేమెగ్గుచేసె। చీడపురుషప్రవ
క్తగ్గేమిచేసె జేను। ఫలుకు కీడొనరించి నిష్కార
ణముగ। సజ్జన పరంపరలకును జగతియందు। రా
మ. ౨౧. పాత్రసంయోజన ప్రతిభ గల్గిన గానిధన
మొసంగిన గాడు దానశాలి। కర్తవ్యమున వివే
కము గల్గినను గాని గడ్డంబు నరసిన గాడు పెద్ద।
సముచితాకారంబు సంగ్రహించిన గాని చదువు
మాత్రనె కాడు సద్విజుండు। న్యాయ మార్గంబునన
డువనేర్చిన గానిపదుగురు సేవింప బ్రభువు గాడు।
విమలతరమైన సదసద్వివేక బుద్ధి। శిష్యసమితికి బో
ధచేసినను గాని। దేశికుడు గాడు మంత్రోపదేశ
మాత్ర। రామలిం॥౨౨. అఖిలజగద్వేషి యగువా
నికడజూడ జాతకసిద్ధాంత చర్చయేల। దుర్వ్యసంబి
య్యైని ధరణీశ్వరుడు పాపనిర్భీకుడనుచు గణింప
నేల। వేడిన మోము వెల్వెలబోవ దొరకీగిపనలేదటం
చునుబలుకనేల వెలిచవ్రుల్లజేగిన విభుడుసత్కాంతగన
డ సేయునంచునుడువ నేల పాపకర్మునిపై రాజ్యభా
రమూన్ప। బ్రజల కెగ్గగునని వచింపంగ నేల। నె
ఱుగరింతియెకాక పరేంగితంబు। రామ. ౨౩. అ

ల్పనితో నైన నధికునితో నైన జెలిమిగావించినజే
టుపచ్చు। గోరంతవాడైన గొండంతవాడైనబగ
కనర్థమస్పృహపాప్పవర్తి। విద్యాధికుండైనవిత్తాధి
కుండైన నజ్ఞాతకులునితో నంటుదగదు। ధనమెం
తగల్గిన జనమెంతగల్గిన గర్వమందకయునిక్క కా
ర్యాంతరణి। యిట్టినయమూర్గమెఱుగక యిచ్చవచ్చి
। నట్లుచరియించువానికిహానివచ్చు। నాడికలుగల్గు
నిదినిక్క మరసిచూడ। రామ. ౭౮. అప్పుదీఱువ
నైన హరియింపనైనసుదలచుమానిసికి బత్రంబువ
లదు। వఱగవతిస్థైనభద్రేభమైనను త్యాగశీలున
కు లక్ష్యంబుగాదు। అధికాశగలవాని కల్పసంతో
షికి గణ్యంబుగాకుండుగనకశిఖరి। నాథుండు ర
క్తుడైన విరక్తుడైనను దరుణి కేమిటికి సౌందర్యరే
ఖ। పరమ హితుడైనమిక్కిలివగతుడైన। నొక్క
తీరున గనిపించుచుండుగాదె। చెఱుప దలచినయ
ట్టి దుశ్శీలునకు। రామ. ౭౯. పుణ్యనదీజలంబులుని
షిద్ధములౌనె యొకడు తప్పెఱుగక నుమియుమా
త్ర। ప్రబల షోడశకలా పరిపూర్ణచంద్రుడొక్క
కళంకమున మోదకరుడుగాడె। పెక్కునూను

రులోకఁబెట్టదీవించుచో నొకమంత్రమ్మినశుభం
బొనరకున్నె । బహుళకఫ గ్రహవ్యాప్తిబలముగల్గి
నచోట నొకకర్పూరదృష్టి కీడొనఁగనెట్లు । గనుకను
బహుళశంబునీనంబు కొంచెమైన । గొనుమ దెంప
కయెనుకఁ నెనుకఁవగుణమ్ము । రాజమహాత్త్వైననిదియె
పద్ధతిదలంప । రామ. ౭౬. లవణాబ్ధిమహాధుర్యమున
హించు నేయంచు మధురోదకములకం ప్రాప్తివలన
। ఘనవిస్ఫులింగ భీకర దవాగ్ని జ్వాల లాఱునే చు
లుకోదకాప్తివలన । కతక మొకఁటిరాచి కలుష
మాత్రంబున నేటిలోనిజలంబు తేటపడునె । యక్షి
హతసర్వాంగుడగుమానవుండుజిహ్వా నవాతు జో
నుప సౌఖ్యంబు గనునె । ప్రబలపాతక పూర్ణు డ
ల్పంబుసుకృత । మునను శుద్ధుండు గాకుండునను
టనికఁ । మాటుగాకేమియిచ్చకం బనృతవాది ।
రామ. ౭౭. పరవధూటినిభంగ పఱచంగ దలచిన
నెన్ని నేరము లైన నెన్న వచ్చు । ప్రభువుగొల్చిన
వానిభంగింపదలచిన దుర్మార్గునకు జేటుదొలగకుం
డు । నరునకుదనయందు నాలియున్నంతట నెం
త దేశంబేగవింత లేదు । తనప్రయోజకత్వంబు

న్న దనునెప్పు డాశ్రయింపగ నెందఱైనగలరు । తనయెడలసాధుభావంబు దవిలియున్న । సాధుజనులెందఱైనను జగతిగలరు । మంచిదగునారు తననోరు మంచిదైన । రామ. ౭౫. జీలుగుబెండ్లచేజెవులు పెంచగ వచ్చు గూర్ప నేర్చునె రత్నకుండలములు । తంతువుల్ పెనిచిసూత్రము రచింపగనేర్చు దెచ్చునేహార మౌక్తిక చయంబు । సాధకుల్గాని యూడ సాము నేయగవచ్చు జనికూర్ప గలదె ఖండన జయంబు । పరరాజుపాల్పల్ల బడుగాక యనయంబు బడయ గలండె సంపత్సమృద్ధి । నీకటాక్షప్రసారంబు లేకయున్న । ఫలము జెందంగనేర్చునే పౌరుషంబు । పొరలు గాక యహంకారమునన రుండు । రామ. ౭౬.

దాసికిదండంబు తలగొఱిగించుట చెలికానిశిక్ష భాషింప కునికి । భార్యకు దండంబుపడక వేఱుగ నుంట విబుధ దండము గారవింప కునికి । యుపకారికిని దండ మపకృతి నేయుట తాపసిదండంబు తాళ్మినేత । గర్వాంధునకు శిక్ష గౌరవింపకుండుట ధనవంతునకుశిక్షతప్పగొనుట । యిట్టిసయ

పూర్ణ మెఱుగక యిచ్చవచ్చి । నట్లుచరియించు
వారికిహానివచ్చు । నాఁడికలుగల్లునిదినిక్కము మఱసి
చూడ । రామలిం॥ రాం. పరునితోరమియించు భా
ర్య గూడుటకంటె మ.లిన దాసీసంగమంబు మేలు
పరపీడనము చేయుప్రాభవంబునకంటె నధికమై
యొప్పుభిక్షాశనంబు । ననికోహాటించు సైన్యాధి
పత్యము కంటె గోపాలకత్వంబుకొంతమేలు । జె
ప్పగలేనిమంత్రిత్వమునకంటె గైపుగాదేసూపకా
రవృత్తి । తనదుచెల్లెలి దోడ్డ భూపునకిచ్చి । యత
ని వల్లను సిరిగాంచునంతకంటె । నరసమైతోచు
గంటెవాసరితనంబు । రామలిం॥ రాం. నగవుమా
ర్గంబు దంతములు దోపక యునికి మనసు నొప్పి
క యునికి మాట నేర్పు । వేడునేరుపు చెంత విని
పింపకుండుటదాన సౌష్ఠవము సత్పాత్రుకిడుట । జ
నరంజనము సేత ధనము గూర్చెడునేర్పు మొగ
మోట విడుచుటతగవు నేర్పు । అతిరహస్యంబెల్లనా
లోచనము నేర్పు తఱియెఱుంగుట రిపు జెఱుపునే
ర్పు । శక్తిపొగడించు కొన నేర్పు సాహసంబు । హె
చ్చరించుట పనులు సేయించు నేర్పు । మౌనము

న్యలయొచ్చెంబు మాటునేర్పు । రామ॥ ౭౨. ఊ
హింపుచుండు సామోపాయమొక్కటిసమస్సైన
యెడమైత్రి నలుపునతడు । నూహింపుచుండుదా
నోపాయ మొక్కటి బలమంతు లోకువ పఱుచున
తడు। నూహింపుచుండు భేదోపాయ మొక్కటిచెఱు
ప దలంచు నిశ్చింతుడతడు। నూహింపుచుండుదం
డో పాయమొక్కటిబలహీనులోగొనిప్రబలున
తడు। చతురుపాయప్రయోగ విజ్ఞానవిదులు। మం
త్రులెఱుగంగవలయు నీమర్మమెల్ల । పరిహారము
నేయ గార్యంబు వమునదప్ప । రామ॥ ౭౩. ఘనక
మైథున మప్పు మూలధికారంబునాదిసౌఖ్యము క
ష్టమంతమునను। సద్వ్యథతమము నౌషధమునుమి
తభుక్తియాదిగష్టము సౌఖ్యమంతమునను। నఘము
ర్ణ దష్ఠి నిందాన్వితుండుప్రవాసిజీవన్మృతులువీరు క్షి
తితలమున। శివలింగ క్షేత్రతటాకమునప్రతిష్ఠలబ్రి
బలువారలు చచ్చిబ్రతుకువారు। తనయుడేకార్తిక
న్య సజ్జనులపనియు। యధికమైత్రోచుగడ సజ్జనాప
లికిని। నొనరుచునుగీహితమ చేయుకోర్చి ఘలుపు।రా
మ॥ ౭౪. చెఱుకునెప్పకి మూగు చీమల భంగని వ్వా

ఘ్రింబునాసించు వరలభంగి । నెంగిలిపుల్లెల కేగు
కాకులభంగి గోష్ప్యాంగముల కెక్కు గోడుసులట్లు
శవముపై గవిసెడు జంబుకంబుల భంగి మలముపై
ముసరు నీగలవిధమున । గోరిందపొదల జైకొనును
ష్ట్రిములలీల గాటిలో బొరలాడు ఖరములవలె । క
టికి చీకటి దిరుగు ఘూకములరీతి । దిత్రిగదిసెడు
కుక్కల మొత్తముబలె । దుష్టవిభునాశ్రయింతు ర
శిష్టజనులు । రామ॥ ౯౭. శ్రీవైష్ణవుడుగుద్ద చెరువు
లో గడిగిన నదియు సదాచారమనగ దగునె। సో
మయాజినుతుండుశునకంబుజంపిన నదిన్యాయప
ద్ధతి యనగ దగునె । పరపీడనము రాజవరుడొన
రించిన నదిసాధువర్తనంబనగ దగునె । పౌరాణి
కుండుల్లిపాయ భక్షించిన నదినిషిద్ధంబుగా దనగ
దగునె । ఛాందసుండొక్కరుడు మలోత్సర్జనంబు
సేయబోవుచుశివునినర్చించెనేని । నదియువేదోక్త
పద్ధతియనగదగునె । రామలిం॥ ౯౮. తొంగుండ
మంచంబుదొరక లేదనిచెప్ప బంటునకబ్బునే ప
ట్టుపఱుపు । దొరసాని కొకపల్లె దొరక దంచుద
లంచదొత్తున కబ్బునేతొగరు చీర । యంబటి తో

నికుప్పబ్బ లేదనిపల్కవాంచ సేయునె పిండివంట
లకును । కంకులకొజ్జలు కాలంబుగోల్పుచ్చు నూచ
బియ్యంబు శిష్యులకు గలదె। యింగిత విచారమాత్ర
లోనించు కేని । నూహా సేయక కలివోయునట్లు
వంక । జూచు చుందురు రజ్ఞులు క్షోణియందు। రా
మ॥ ౭౨. నివ్వాళిపళ్లెంబు నృపునకుబట్టిన కాంత
యొప్పనె నిషేకంబునకును । మకరధ్వజుని కేళిమ
ననురంజిల జేయునువిద యొప్పునెమల్లయుద్ధమున
కు । దుక్కనాగలియుంగ జెక్కవడ్రింగికి గలుగు
నే మేడలు గట్టనేర్పు । సాదాపని మెఱుంగుజాడ
గాంచుసానారి కుందనంబునమెఱు ల్గూర్ప గలడె
పుక్కిటి పురాణములబొ్రద్దు బుచ్చునతడు । చెల
గి సద్గ్రంథ కథలెల్ల జెప్పగలడె । యెఱుగ రింతి
యెకాకప రేంగితంబు । రామలిం॥ ౭౩.

కుడుచునప్పుడు చిత్రగుప్తుల కిడునట్టు లీనా
ము వారుల కిచ్చునేర్పు । పప్పు చల్లెడువేళ వడ్రిం
గి కిడునట్టులీనాము వారల కిచ్చు నేర్పు । ధాన్యం
బులొకవేళ దాసర్లకిడునట్టు లీనాము వారల కిచ్చు
నేర్పు । పనలెత్తుచో లేకి పాఱవైచిన మాడ్కినీనా

ము దారుల కిచ్చునేర్పు । గలిగె సూరూర గ్రా
మాధికారులకును । బ్రభువులును రాష్ట్రులైన కారణము
చచ్చు । వానికహానాబ్దికమటన్న వార్తవినుము । రా
మ ౭౩. ఇల్వలుం డిష్టాన్న మిడదె భూసురులకధ్వ
యునము లేదె దశాస్యునకును । దుర్యోధనుడు వి
ప్రవర్యుల బ్రోవడే కాలనేమికి జపగరిమ లేదె ।
బాణున కీశ్వర పదభక్తి వెల్లియొకసాలుష్టుంను వైభ
వోన్న తిగనండె । బలిదైత్యునకుదాన పటిమయంబు
కొఱతయె వృత్రుండునిక్కమాన్వితుడుగాడె । నా
శ మొందరెదుర్వర్తనమునవీరు । హృదయశుద్ధత
లేకుండెనేని నరుల । కెంత సుగుణంబు గలిగిన నెం
దు కొఱకు । రామ. ౭౦. అగ్రహారములు సామా
వశిష్టము లయ్యె మాన్యంబులన్నియు మంటగలిసె
బత్తెంబునకు దొంటి పడికట్టుదప్పెను బుధజనం
ల రాక పోకలుడిగె । వర్షాశనంబులు వఱదపాలై
పోయె మలపతీలను బ్రబల మానిపోయె । నశియిం
చి పోయె వంటరుల శిరస్తారు గజ తురంగములు
తా కట్టువడియె । ధాత్రి కాస్థానములకిట్టితట్లుపుట్టె ।
గరిన విస్తుని రాజ్యాధికారి జేసి । యెంత పీడించితివి

సత్క్రియేంద్రకోటి। రామ. ౫౧. ఉభయసంధ్యల
యందుస్నానసద్విప్రసంగ్రహంబునకొనకయు నదిగంబర
తలు। గ్రాసాతిరేకం బకారణహింసంబుచరణద్వ
యూల్ప సంత్రాసంబు। పరవనితా పరవిత్తహరణా
భిలాషయు స్వాంగవాదనము ద్యూతాభిరతియు
మలినాంబరతజానుప్రలమ్మ సేర్పుటయపవిత్రభక్ష
ణము దత్తాల్పపూజ। పలుమ ఉమియుట యశ్లీలభా
షణంబు। మొదలుగా గలదుర్గుణంబుల నటింప।
శ్రీని వాసున కైనను సిరిపోలంగు। రామలింగేశ॥
౫౨. సూన మూయంగమూకుడుగల్గు గాకెందు గ
లదె తానోకతటాకంబు మూయ। నాజ్ఞ పెట్టగనర్త
మగు గాకమామిళ్ళ కర్హ మెగుక్రిళ్ళ కాజ్ఞపె
ట్ట। చెలములోనీరు డోంకుల జల్ల దోడుగాకబ్ధితో
యముదోడ నలవియగునె। దాసుని శిక్షింప దగు
నేరకుండిన నర్హామె శిక్షింప నతని భార్య। గా
ఢతర మైన యధికారగర్వమునను। గాననేరడు
కోప మూర్ఖజనపాలు। డిడియకర్తవ్యమని యెవ్వ
డెఱుగకుండు। రామ. ౫౩. కాశికి మార్గంబుకడ
వెళ్ళజూపి రే యెదిరేతలిదంపు తెల్లకాల। మిం

టింట బెట్టించెనే పుణ్యసతి శిక్ష మతిథి బోషించి రే యనుదినంబు। తరుశిక్క గడపుట్టదాపనిర్మిం చిరే యత్తబోధించెనే యన్ని పనులు। ప్రతి శబ్ద మునకు విభక్తు లేర్పఱిచిరే కాలువద్రవ్విరే కడలి ముట్ట। నిట్లుమార్గంబుజూపన నేకగతుల। గార్యము ల దిద్దికొనవలె గానసరులు। జడత వహియింప స ది లోకసమ్మతంబె। రామ. ౬౪. మావితోపులు పం డి మహాఫలంబులు రాల్చి మొక్కలు దొలిపించి పెక్కగాగ। నవితోటలాయెనా యపితెచ్చి గుం టలోపల నాటి తలుచుగా పెలుగువెట్టి। కందకం బులు ద్రవ్వి గట్టిగా గూళ్ళల్లి దుక్కలు దున్నింప దోజలాను। కన్నంతమాత్రనఘనుడుగా డిలదం డ్రిపోషకుండగువానిబోలలేడు। పోషకుడు రా జు ప్రజలెల్ల బుత్రసములు। వారికన్యోన్య కలహం బు వచ్చినపుడు। ప్రభువులకునీతిసమపక్షపాతనిర తి। రామ. ౬౫. హరునందుభక్తివిద్యలయందు వ్య సనంబు శక్తిగల్గినచోట సైరణంబు। గురునియం దును సేవ పరగుణంబుల బ్రీతి కాంక్ష సత్పురుష సాంగత్యమందు। నాపన్న జనతార్తి హరణంబు

నందునస్వార్జితవిత్తవ్యయాభిలాష। స్వకళత్రమున
యందు సంగమాసక్తిభయంబులోకాపవాదంబువ
లన। సత్పురుషసత్త్వములకౌర సకలలోక। పూజ
నీయులు వారల బొగడవశమె। పండితోత్తమను
తిపాత్రఫాలనేత్ర। రామలిం॥ ౬౮. తనవృత్తియ
నుచు నమ్మునదేల చనువేళ గాయంబు దనయది
గాకయుండు। తనవిత్తమనుచు నమ్మునదేలచను వే
ళ గొనచని కమ్మిగైకొనకయుండు। తనవారలను
చు నమ్మునదెల చనువేళ రమణియెవెను వెంటరా
కయుండు। తన గేహమనుచు నమ్మునదేల చను
వేళ నిమిషమైన శవంబు నిలువకుండు। తనదియే
దియు గాదిది తథ్యమరయ। దాను జేసినధర్మంబు
తనకుదక్కు। పొరలుదానినెఱుంగడు బుద్ధి జడు
డు। రామలిం॥ ౬౯. ధనమున్న నృప వహ్ని తస్క
రభయచింత గునుకు కంటికిరాక కుందుచుండు।
ధనహీనుడగువాడు దారపుత్రావన దుర్భరార్తికి
నేమిదోచకుండు। పుత్రవంతుండైన పురుషాగ్రగ
ణ్యుండు తనమృత్యుభీతికి దల్లడిల్లు। సంతానహీను
డౌ జనుడ జన్మంబునకు గతిలేదటంచునుగలగుచుం

డు । సౌఖ్యదంబని సంసార జలధిమునుగు । జనుని
కెవ్విధమునసైన జర్చసేయ । నిన్నియునువ్యర్థ మ
నుబుద్ధియెంచులేదు । రా॥ ౯౮. విన్నవించితిలేనిశ్చ
త్రాంతమంటిరా తావకసర్వజ్ఞతకు గొఱంత । దుర్భ
రభవ వార్ధిపోయితేమంటివా యది ఘనమా హాల
హాలముకంటె । బ్రహ్మావ్రాతకు మాఱు పలుకరా
దన్న మార్కండేయు బ్రోచుట కల్లవార్త । యహాస్త
శరణ్యుండ వగునట్టినీపునన్ దూరాననొపుగంగ
ద్రోయ జనదు । నాథకమనీకటాక్షేక్షణమ్ముచేత
సుగుణఖనియైన యడిదమునూరయాఖ్యు । మను
పసతీర్త్రి దక్కించి కొనగవచ్చు । రాము॥ ౯౯. భ
య మేల కొండంతపగతుడు నాకున్న మెచ్చుప్రసం
చిన మేటికలుగ । నాకేల శోకసంతాపంబుననుగుం
ద శీతాంశుమౌళి నాచెంత నిలువ । తస్కరభీతికి వ
ల్లడిల్లగనేల ప్రమథులతో శూలపాణినిలువ । నగ్ని
భీతికి నాకునలుకంగ నిక నేలగంగాధరుండు నాక
డవసింప । ననుచు నెంతటి కెంతటికలుకులేక । న
మ్మియుంటిని నీప్రాపు శాసనమున । జాగరూకుడ
వై నన్ను సాకవయ్య । రామలింగేశ రామచంద్ర
పురవాస ౧౦౦ అడిదమునూరకవివిరచిత

స మా ప్త ము

# ప్రకటన

గోదావరిజిల్లా కాకినాడనగరం పత్రివారివీధి పెద్దమసీదుకు పశ్చిమప్రక్క మంగు వెంకటరంగనాధరావుగారి నె 1862రు యింటియందుండు శ్రీ వెంకటేశ్వర విద్యాసాగర ప్రెస్సునందువిక్రయించబడుగ్రంథములు.

హోల్డింగులై పువి.

శుకరంభా సంవాదం, సుమతి, నరసింహ, వెంకటాచలపతి, భళిరకరివేల్పు, శతకములు. సీతాకల్యాణం యక్షగానం, దసరాపద్యములు, శ్రీరామవిన్నపం, సీతసమర్త, యజుర్వేద సంధ్య, పుష్పబాణవిలాసం, కపోతవాక్యం, కృష్ణజననం, ఆంజనేయదండకం, గజేంద్రమోక్షం కీర్తన, శ్రీహరివిన్నపములు, దశరత్నములు, నిట్టలప్రకాశంగారికీర్తనలు, తిరుమంత్రం, గొట్టుప్రెమరు సీతాకల్యాణంపాట, అరసవిల్లి సూర్యనారాయణదండకం, భర్తృహరి, పెద్దకుచ్చెలకథ,

# ప్రచురపత్రిక.

## పుస్తకవ్యాపారస్థులకు

గోదావరిజిల్లా కాకినాడనగరం పత్రివారివీధి నె 1862రు యింటియందుంచబడిన శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ప్రెస్సునందు శిరకముల తెలుగుళైపులతో అనేకరకముల గ్రంథములు ముద్రించి విక్రయించుచున్నారము. గ్రంథములయందు తప్పులుండవు కాగితములు దళసరివి బైండుమంచివి ధరలుచవుక యిదిగాక వర్తకులకు కొన్ని కొన్ని సమయములయందు కేవలము కొన్నిరకములే అమ్మకమునకు జరూరైవుండును ఆప్రకారం యేరకంగ్రంధములు యేఅచ్చుతో యెన్ని దినములకు సప్లయిచేయుమంటే ఆలాగునయివ్వగలము. పేపరువగైరా స్టాంపు యెప్పుడు ప్రెస్సువారివద్ద నిల్వయుండును.

మంగు వెంకటరంగనాధరావు.